


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

బుధవారం 7 అక్టోబర్ 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 2




# 27 లక్షల మందికి ఏకకాలంలో అల్పాహారం- ప్రపంచంలో ఎక్కడా లేదు







భానుపురి /మునగాల

రాష్ట్రంలోని 27 లక్షల మంది విద్యార్థులకు ప్రతిరోజూ వేడివేడి అల్పాహారం అందించే కార్యక్రమం ప్రపంచంలో మరెక్కడా లేదని, తెలంగాణలోనే ఈ వినూత్న పథకాన్ని అమలు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారం ఉచితం కాదని, అది రాష్ట్ర భవిష్యత్తు మానవ వనరులపై చేస్తున్న పెట్టుబడని పేర్కొన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండి బాగా చదువుకుంటేనే భవిష్యత్తులో రాష్ట్ర ఉత్పత్తికి పెద్ద ఎత్తున తోడ్పడతారని, తద్వారా జీఎస్‌డీపీ వృద్ధికి దోహదం చేస్తారని చెప్పారు.సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలోని మునగాల గ్రామంలో పాఠశాలల విద్యార్థుల కోసం రూ.9.6 కోట్లతో నిర్మించనున్న సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌కు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో భట్టి విక్రమార్క మాట్లాడారు. 1,020 పాఠశాలల్లో చదువుతున్న దాదాపు 60 వేల మంది విద్యార్థులకు ఒకే కిచెన్ నుంచి పరిశుభ్రమైన, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వేడివేడి అల్పాహారం అందించేందుకు మునగాలలో ఈ గ్రీన్‌ఫీల్డ్ కిచెన్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు వారానికి ఆరు రోజులపాటు అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. మూడు రోజులు పాలు, మూడు రోజులు రాగిజావ అందిస్తున్నామని చెప్పారు. ఇంటి వద్ద వంద మందికి వంట చేయడం కూడా కష్టమైన పరిస్థితుల్లో 27 లక్షల మంది విద్యార్థులకు ఏకకాలంలో అల్పాహారం అందించే కార్యక్రమం ప్రపంచంలో ఎక్కడా లేదని, ఇది తెలంగాణ ప్రభుత్వ మాన వీయ దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తని అన్నారు. ఎదిగే వయసులో పిల్లలకు అవసరమైన పౌష్టికాహారం అందిస్తేనే వారు ఆరోగ్య వంతమైన మానవ వనరుగా ఎదుగుతారని చెప్పారు. అందుకే పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు చిన్ననాటి నుంచే నాణ్యమైన ఆహారం అందిస్తూ, వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే బాధ్యతను ప్రభుత్వం తీసుకుందని వివరించారు.

**-సంక్షేమం ఉచితం కాదు.. పెట్టుబడే**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఉచితాలుగా చూడొద్దని భట్టి విక్రమార్క అన్నారు. పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులపై చేస్తున్న ఖర్చు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తిరిగి ప్రయోజనం చేకూర్చే పెట్టుబడిగా అభివర్ణించారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండటం, పిల్లలు చదువుకోవడం, మహిళలు ఆర్థికంగా ఎదగడం, రైతులకు పెట్టుబడి సాయం అందండం ద్వారా రాష్ట్ర ఉత్పాదకత పెరుగుతుందని చెప్పారు. రైతు భరోసా, ఉచిత విద్యుత్, సన్నబియ్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, వడ్డీలేని రుణాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్లు వంటి కార్యక్రమాలన్నింటి అంతిమ లక్ష్యం పేద కుటుంబాలు ఆర్థికంగా ఎదగడమేనని అన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెరిగితే ఆర్థిక కార్యకలాపాలు పెరిగి రాష్ట్ర జీఎస్‌డీపీ వృద్ధికి దోహదం చేస్తాయని తెలిపార

**-నవంబర్ 19న ఇందిరమ్మ కుటుంబ బీమా**

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి భద్రత కల్పించే లక్ష్యంతో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని తీసుకురానున్నట్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. నవంబర్ 19న ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. కుటుంబ యజమానికి ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక భద్రత కల్పిం చేలా ఈ పథకాన్ని రూపొందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో పుట్టిన ప్రతి కుటుంబం తమ కుటుంబానికి భద్రత ఉందనే ధైర్యంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుం టోందన్నారు. దేశంలోనే ప్రత్యేకమైన పథకంగా ఇందిరమ్మ కుటుంబ బీమాను అమలు చేయనున్నట్లు తెలిపారు.

**-రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్**

ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలకు చెందిన విద్యార్థులంతా ఒకే పాఠశాలలో ఒకే కుటుంబంలా చదువుకునేలా ఈ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంగ్లీష్ మీడియం విద్యతో పాటు క్రీడలు, స్టేడియం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని వివరించారు.

**-ప్రజలే మా కుటుంబం**



కోదాడ, హుజూర్‌నగర్ ప్రాంత ప్రజలే తమ కుటుంబమని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెబుతున్నారని, ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసే నాయకులు లభించడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని భట్టి అన్నారు. ప్రజాప్రతినిధులు అధికారాన్ని ప్రదర్శించడానికి కాకుండా ప్రజలు అప్పగించిన బాధ్యతను నెరవేర్చడానికి పనిచేయాలని, ఆ కోవాలోనే ఉత్తం దంపతులు ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని అభివర్ణించారు. మునగాల హెలిప్యాడ్ నుంచి సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ శంకుస్థాపన ప్రాంతం వరకు కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు సుమారు 500 బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు.

# 8 వేల మెగావాట్ల అదనపు భారం- అయినా విద్యుత్ కోతలు లేవు





భానుపురి/పులిచింతల

రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరగడంతో పాటు జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గినప్పటికీ ప్రజలకు ఎక్కడా విద్యుత్ కోతలు లేకుండా సరఫరా చేస్తు న్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. గతంలో ఇదే సమయంలో రాష్ట్ర విద్యుత్ పీక్ డిమాండ్ 15 వేల మెగావాట్లు ఉండగా.. ప్రస్తు తం దాదాపు 20 వేల మెగావాట్లకు చేరిందన్నారు. ఎల్ నినో ప్రభావం వల్ల ఏర్పడిన వర్షాభావ పరిస్థితులతో నదులు, ప్రాజెక్టుల్లో నీటి లభ్యత తగ్గడంతో జల విద్యుత్ ఉత్పత్తి సుమారు 4 వేల మెగావాట్లు తగ్గిందని చెప్పారు. దీంతో మొత్తంగా 8 వేల మెగా వాట్ల అదనపు భారం ఏర్పడినప్పటికీ ట్రాన్స్‌కో, ఎస్పీడి సీఎల్, ఎన్పీడీసీఎల్ సంస్థలు సమర్థంగా పనిచేస్తూ నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నాయని వెల్లడిం చారు. పులిచింతల జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని నీటిపా రుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి భట్టి విక్రమార్క పరిశీలించారు. ఈ సందర్భ ంగా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, ఇప్పటివరకు జరిగిన ఉత్పత్తి వివరాలను అధికారులను అడిగి తెలుసు కున్నారు. యూనిట్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన అనంతరం అధికారులు ఏర్పాటు చేసిన పవర్‌పా యింట్ ప్రజెంటేషన్‌ను తిలకించారు. అనంతరం మీడియాతో భట్టి విక్రమార్క మాట్లా డుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జలవిద్యుత్ ప్రాజ ెక్టులు పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తికి సిద్ధంగా ఉన్నా యని తెలిపారు. ప్రాజెక్టుల యంత్రాలు, యూనిట్లు పూర్తి సామర్థ్యంతో పనిచేసే స్థితిలోనే ఉన్నాయని చెప్పారు. అవసరమైన స్థాయిలో నీటి లభ్యత లేకపో వడం వల్లే జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గిందన్నారు. వర్షా భావ పరిస్థి తులు, ఎండల తీవ్రత పెరగడం ఇందుకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగినప్పటికీ గృహ వినియోగ దారులకు 24 గంటలూ విద్యుత్ సరఫరా చేయాలన్న ప్రభుత్వ నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పెరిగే విద్యుత్ డిమాండ్‌ను థర్మల్ పవర్ ద్వారా అధిగమిస్తున్నామని తెలిపారు. ప్రజలు విద్యుత్ సరఫరాపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మనకంటే పెద్దదైన కర్ణాటకలో పీక్ విద్యుత్ డిమాండ్ సుమారు 20 వేల మెగావాట్లు ఉండగా.. తెలంగాణలోనూ ప్రస్తుతం అదే స్థాయికి చేరిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో పీక్ డిమాండ్ సుమారు 12 వేల మెగావాట్లుగా ఉంద న్నారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగిన ప్పటికీ ప్రజలకు నిరంతర సరఫరా అందిస్తు న్నామని చెప్పారు.

**-నీటి వినియోగంలో జాగ్రత్త అవసరం**

రాబోయే రోజుల్లో వర్షాలు ఆశించిన స్థాయిలో లేకపోతే నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు, శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని తెలిపారు. తదుపరి వర్షాకాలం వరకు అందుబాటులో ఉన్న నీటిని మనుషులు, పశువులు, పక్షుల తాగునీటి అవసరాలకు జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. తాగునీటిని భవిష్యత్ కోసం నిల్వ చేసుకోవడం సాధ్యం కాదని, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని కోరారు. విద్యుత్ రంగంలో నిరంతరం శ్రమిస్తున్న జెన్‌కో సిబ్బందికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు.

**-27 లక్షల మంది విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు ఉదయాన్నే టిఫిన్ అందించే పథకానికి సంబంధించిన సెంట్రలైజ్డ్ కిచెన్ నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని 105 నియోజకవర్గాల్లో ఒక్కో పాఠశాలకు రూ.200 కోట్ల చొప్పున కేటాయించి అత్యాధునిక సదుపాయాలతో పాఠశాలలను నిర్మిస్తున్నామని చెప్పారు. ఒకే ప్రాంగణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలకు చెందిన సుమారు 2,600 మంది విద్యార్థులు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యనభ్యసించేలా వీటిని అత్యాధునిక సదుపాయాలతో తీర్చిదిద్దుతున్నామని వివరించారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ బిడ్డకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి



భానుపురి/సూర్యాపేట టౌన్

గవర్నర్ కోటలో ఖాళీ అయ్యే ఎమ్మెల్సీ పదవిని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కూతురు డాక్టర్ పవిత్ర వాణి కి ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు అప్ప శ్రీనివాసరావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఎమంగళవారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కస్తూరి బజారులోని అప్పం వీరయ్య స్మారక భవనంలో అప్పం శ్రీనివాస రావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 30వ తేదీన సిరిసిల్ల బహిరంగ సభలో పద్మశాలి కులస్తులకు సరైన గౌరవం గుర్తింపు ఇస్తానని ప్రకటించారని, ఇచ్చిన మాట ప్రకారం స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారుడు బ డుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిస్వార్థంతో తన చివరి క్షణాల వరకు ప్రత్యేక కొరకు పోరాటం చేసిన త్యాగశీలి గొప్ప నాయకుడు, తెలంగాణ రాష్ట్ర రాష్ట్రం కొరకు తన మంత్రి పదవి కి రాజీనామా చేసిన తొలి ఉద్యమ నాయకుడు అయిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాబుజీ కుమార్తె డాక్టర్ పవిత్ర వాణి కి గవర్నర్ కోట లో ఎమ్మెల్సి పదవిని ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన త్యాగానికి వారి కుటుంబం నుండి ఉన్న ఏకైక కుమార్తె కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి కొండా లక్ష్మణ్ బాపూజీ గౌరవించాలని బాపూజీ కాంగ్రెస్ పార్టీ కి తెలంగాణ సమాజానికి చేసిన త్యాగానికి సేవలకు గుర్తింపుగా ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చలమల్ల నర్సింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి దూలం నగేష్, కౌన్సిలర్ నాగుల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి పొన్నం వెంకన్న, యలగందుల సుదర్శన్, చేనేత సహకార సంఘం ప్రధాన కార్యదర్శి జీవనపల్లి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ యలగందుల సాయి, మిట్టకోల యుగంధర్, బాల్నే క్రాంతి, పోట్ట బత్తుల గోవర్ధన్, పులిపాటి వెంకటేశ్వర్లు, చేపూరి లక్ష్మణ్, యాన్నం ఉమేష్, రాపోలు ఉపేందర్, వోల్టాస్ జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో పేట పెసర్లకు రికార్డు ధర

- ఇతర రాష్ట్రాల ఎగుమతితో పెరుగుతున్న ధర

-జాతీయ స్థాయి మార్కెట్లను తలదన్నేల క్వింటా రూ 9200 పలికిన పేట పెసర్లు



భానుపురి /సూర్యాపేట టౌన్

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కు ప్రస్తుత సీజన్లో రైతులు తీసుకొస్తున్న పెసర్లకు జాతీయ స్థాయిలో రికార్డు ధర పడినట్లు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మార్కెట్ సెక్రటరీ ఎం.డి. ఫసీయోద్దీన్ లు తెలిపారు. ప్రభుత్వం పెసర్లకు మద్దతు ధర క్వింటా రూ 8780 ప్రకటించగా సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కు రైతులు తెచ్చిన పెసర్లకు అంతకు మించి క్వింటా రూ 9,200ల ధర పడిందని ఈ ధర దేశంలోని పెసర మార్కెట్లలో పడే ధర కంటే అధికమన్నారు. దేశంలోనే అతి పెద్ద పెసర మార్కెట్ గా ఉన్న మహారాష్ట్రలోని అకోలా మార్కెట్లో క్వింటా రూ 8,851 ధర పడగా తమిళనాడులోని సేలం మార్కెట్లో క్వింటా రూ 6వేలు పడిందన్నారు. మన ప్రాంతంలోని రైతులు చెత్త చెదారం లేకుండా పరిశుభ్రమైన పెసర్లను మార్కెట్ కి తీసుకొస్తుండడంతో ఈనామ్ లో పోటీతత్వంతో ధర పెరుగుతుందన్నారు. అంతే కాకుండా మన రైతులు పండించిన పెసర్లు దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నాయని ఇది సూర్యాపేటకు దక్కిన అరుదైన గౌరవమన్నారు. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కి వచ్చిన రైతు కళ్ళల్లో ఆనందం నింపేలా పాలకవర్గం, అదికారులు ఎప్పటికప్పుడు ధరలను పర్యవేక్షిస్తూ రైతుల ఉత్పత్తులకు మంచి ధరలు పడేలా కృషి చేస్తున్నామన్నారు.

# సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ ను అడ్డుకుంటున్న గురు శిష్యులు

భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ ను రాకుండా అడ్డుకుంటున్న గురు శిష్యులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇద్దరు ద్రోహులేనని, వీరితోపాటు మాజీ మంత్రి నల్లగొండ జిల్లా ఇలాకాలో జానారెడ్డి సైతం అడ్డుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే సూర్యాపేటకు బుల్లెట్ రైలు స్టేషన్‌ను మంజూరు చేసినప్పటికీ, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా అలైన్‌మెంట్‌ను మారుస్తూ పంపిన ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని, మొదటి రెండు ప్రతిపాదనల ప్రకారమే సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ గత 54 రోజులుగా బుల్లెట్ ట్రైన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిరంతరాయంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు భారతీయ జనతా పార్టీ తన సంపూర్ణ మద్దతును కొనసాగిస్తోంది. ఈ ఉద్యమంలో భాగంగా వరుసగా రెండో రోజు కూడా బీజేపీ శ్రేణు లు దీక్షా శిబిరంలో కూర్చుని రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిపై నిరసన వ్యక్తం చేశారు.మంగళవారం దీక్షా కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ మండల అధ్యక్షు లు అలుగుబెల్లి సైదిరెడ్డి, పెన్‌పహాడ్ మండల అధ్య క్షులు తాళ్లపల్లి మధు ల ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి నిరాహార దీక్షకు కూర్చున్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు, సూర్యాపేట మాజీ శాసన సభ్యులు శ్రీ సంకినేని వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దీక్షలో కూర్చున్న రూరల్, పెన్‌పహాడ్ మండలాల నాయకులకు ఆయన పూలమాలలు వేసి సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా సంకినేని వెంకటేశ్వరరావు సమా వేశంలో మాట్లాడుతూ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభు త్వం సూర్యాపేట జిల్లా ప్రజల పట్ల అవలంబిస్తున్న పక్షపాత, నిరంకుశ వైఖరిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం మొదట రూపొందించిన ఒకటి, రెండు అలైన్‌మెంట్ల ప్రకారం బుల్లెట్ ట్రైన్ మార్గం జాతీయ రహదారి 65 కి సమాం తరంగా చౌటుప్పల్, సూర్యాపేట, కోదాడ మీదుగా వెళ్ళాల్సి ఉంది. దీని ప్రకారం సూర్యాపేటకు స్టేషన్ కూడా మం జూరైంది. కానీ, ప్రస్తుత రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా సూర్యాపేటను నిర్వీర్యం చేయడా నికి, రూటును మార్చి మూడవ ప్రతిపాదనను (ఫ్యూ చర్ సిటీ, హాలియా, వాడపల్లి మీదుగా) కేం ద్రానికి పంపి సూర్యాపేట ప్రజల నోటికాడి కూడును లాగేసు కుంటోంది.. రాష్ట్ర ప్రభుత్వ పెద్దల రియల్ ఎస్టేట్ లాభాల కోసమే అలైన్మెంట్ నూ మారు స్తున్నారు..




**-కేంద్రం ఇస్తుంటే, రాష్ట్రం అడ్డుపడుతోంది..**

ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సూర్యాపేటకు ఇప్పటివరకు సరైన రైల్వే కనెక్టివిటీ లేదనే విషయాన్ని గుర్తించి, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇక్కడి ప్రజలకు న్యాయం చేస్తూ స్టేషన్ మంజూరు చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రాజకీయ స్వార్థంతో రూట్ మార్పు ప్రతిపాదనలు పంపి అడ్డుపడుతోంది. కేంద్రం రైలు ఇస్తానంటుంటే, రాష్ట్ర ప్రభుత్వం నోటికాడికి వచ్చిన బువ్వను అందరినీ అందుకోనివ్వకుండా చేస్తోంది.

**-ఎమ్మెల్సీ ఎన్నికల్లో బుద్ధి చెబుతాం**

ఈ అలైన్‌మెంట్ మార్పుపై కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక అధికార పార్టీ నాయకులు తమ వైఖరిని తక్షణమే స్పష్టం చేయాలి. సూర్యాపేట ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా వ్యవహరిస్తే, రాబోయే గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇక్కడి ప్రజలు, నిరుద్యోగులు, విద్యావంతులు కాంగ్రెస్ పార్టీకి ఓటు రూపంలో తగిన బుద్ధి చెప్పడం ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో సుధా బ్యాంకు ఎండి పెద్దిరెడ్డి గణేశ్ సాయంత్రం దీక్షలు కూర్చున్న వారికి పళ్ళ రసాలు ఇచ్చి విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, రమణాచారి,జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమల్ల నరసింహ, దేవుడి కుమార్, జర్నలిస్టు లు భూపతి రాములు ,కందుకూరు యాదగిరి, వెలుగు వనిత, శోభ, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబిద్, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కీషన్, మండల అధ్యక్షులు మాదవరపు అనిల్, సర్పంచ్ సుందరి రామారావు, ఉప సర్పంచ్‌లు సూర్యాపేట పెన్పహాడ్ మండలాల ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, సీని యర్ నాయకులు ,,మోర్చాల అధ్యక్షులు , శక్తి కేంద్ర ఇన్చార్జిలు , బూత్ అధ్యక్షులు, బుల్లెట్ ట్రైన్ సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు

# వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైన భజన పోటీలు






భానుపురి/సూర్యాపేట టౌన్

ఉమ్మడి సూర్యాపేట నల్లగొండ జిల్లా వికాస తరంగిణి శాఖ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో భజన పోటీలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి శ్రీ చిన్న జీయర్ స్వామివారి 70వ తిరునక్షత్రం పుట్టినరోజు వేడుకల సందర్భంగా గ్రామాలలో ఉండే కళాకారులను భజన బృందాలను ప్రోత్సహించుట కొరకు ఈ పోటీలను నిర్వహిస్తున్నట్టు కార్యక్రమా క న్వీనర్ నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు తెలిపారు. ఏ పోటీలలో 38 భజన బృందాలు 600 భజన పరులు పాల్గొన్నారు. సూర్యాపేట వికాస తరం గిణి శాఖ చక్కటి ఏర్పాట్లు చేశారని పాల్గొన్న భజన పరులు సంతోషం వ్యక్తపరిచారు. జిల్లా స్థాయిలో మొట్టమొ దటిసారిగా సూర్యాపేటలో ఈ భజన పోటీలు నిర్వహి ంచడం పట్ల గ్రామాలలో ఉన్న భజన బృందాల సభ్య లు సంతోషం వ్యక్తపరిచారు. సూర్యా పేట వికాస తరంగిణి శాఖ సభ్యులు చక్కటి సమన్వ యంతో ఉదయం 9 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహి ంచారు. పోటీలకు జడ్జిలుగా అక్కెర నాగేంద్ర చారి టీటీడీ ధర్మచార్యులు, గంగుల శ్రీనివాస్, పుల్లూరి ఉమా టిటిడి భజన బృందాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**-నేడు కోలాటం చెక్కభజనల పోటీలు**

ఈ కార్యక్రమాలలో భాగంగా బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు కోలాటం మరియు చెక్కభజన బృందాల పోటీలు నిర్వహిస్తున్నామని వేణుగోపాలచార్యులు తెలిపారు.

## బాల సదనం భవనం ప్రారంభోత్సవం

భానుపురి/భువనగిరి



యాదాద్రి భువనగిరి జిల్లాభువనగిరి పట్టణం లోని సింగన్నగూడెం వద్ద నూతనంగా నిర్మించిన బాల సదనం భవనాన్ని మంగళవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాల సదనం లోని బాలికలతో ఎమ్మెల్యే మాట్లాడి వారి యోగక్షే మాలను అడిగి తెలుసుకున్నారు. బాలల సంక్షేమం, వారి భద్రత, విద్యాభి వృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధా న్యత ఇస్తోందని అన్నారు. బాల సదనం ద్వారా పిల్లలకు మెరుగైన వసతి, విద్య, సంరక్షణ అందేలా అవసరమైన చర్యలు తీసుకుం టామని తెలిపారు.ఈ కార్యక్ర మంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వెంకారెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి--రవికు మార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తి, జిల్లా సంక్షేమ అధికారి చ. శ్రీనివాస్, డీఈ శివకుమార్, వ్యవ సాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ శ్రీరేఖ--బాబురావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఇతర ప్రజాప్రతి నిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటాం

-తహసిల్దార్ పుష్పలత



భానుపురి/కట్టంగూర్

మండల కేంద్రంలోని పెద్దచెరువును ఎఫ్టిఎల్ పరిధి గుర్తించి హద్దులు ఏర్పాటు చేస్తామని, ఆక్రమణదారులపై చర్యలు తప్పవని స్థానిక తహసిల్దార్ పుష్పలత తెలిపారు. పెద్ద చెరువు ఆక్రమణకు గురైందని ఇటీవల బీజేపీ నాయకులు కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో పై అధికారుల ఆదేశాలతో మంగళవారం చెరువును రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పుష్పలత మాట్లాడుతూ రెవిన్యూ ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా చెరువుకు ఎఫ్ టి ఎల్(పూర్తి నిల్వ సామర్థ్యం )పరిధిని గుర్తించి హద్దులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. చెరువుకు ఉన్న రెండు తూములు శిథిలావస్థకు చేరాయని, చెరువులోకి వచ్చే వరద నీటి కాలువ పూర్తిగా మట్టితో పూడుకపోయిందని, తూములకు, మరమ్మత్తులు పూడికతీత పనులు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. చెరువును పూర్తిగా సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని సర్వేయర్ ను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఆక్రమణలకు పాల్పడ్డ వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని వివరించారు. పరిశీలన వెంట మండల గిర్దవార్ జిబిఎస్ రామారావు, జిపిఓ అల్లావుద్దీన్ ఇరిగేషన్ శాఖ అధికారి రాజేష్, నాయకులు ముక్కామల శేఖర్, వార్డు సభ్యులు ఏనుగు సైదులు, బిజెపి నాయకులు కోమటి నర్సింహ్మ,అయితగోని శివ ఉన్నారు.

# సొంత డబ్బుతో ఆలయం ముందు సీసీ నిర్మాణం

-వార్డు సభ్యులు ఏకుల సుజాత సైదులు ఆదర్శమన్న మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నరసింహ



భానుపురి/కట్టంగూర్

పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సొంత నిధులతో ఆలయం ముందు సిసి రోడ్డు నిర్మించడం ఆదర్శనీయమని పిసిసి డెలిగేట్, మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నరసింహ యాదవ్ కొనియాడారు. కట్టంగూర్ మేజర్ గ్రామ పంచాయతీ నాలుగో వార్డ్ సభ్యులుగా గెలుపొందిన ఏకుల సుజాత సైదులు పంచాయతీ ఎన్నికల సమయంలో తనని గెలిపిస్తే గ్రామంలోని ప్రధాన కూడలి అయిన కోటమైసమ్మ ఆలయం వద్ద సొంత ఖర్చుతో సిసి రోడ్డు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు గెలిపించడంతో ఇచ్చిన మాటకు కట్టుబడి రెండు లక్షల వ్యయంతో అట్టి పనులను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి ముఖ్యఅతిథిగా హాజరై పనుల ప్రారంభం అనంతరం ప్రసంగించారు. రాజకీయాలు డబ్బుమయమైన నేటి రోజుల్లో సొంత నిధులతో ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టడం అరుదైన విషయమని అన్నారు. ప్రభుత్వ నిధులకు ఎదురు చూడకుండా ప్రజల అవసరాన్ని గుర్తించి సొంత వ్యయంతో పనులు చేయడం స్ఫూర్తిదాయకమన్నారు. ఇదే భావనతో అందరూ పనిచేస్తే ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయన్నారు. గ్రామాభివృద్ధికి రాజకీయాలకతీతంగా అందరూ సమిష్టిగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. సర్పంచ్ ముక్కామల శ్యామల శేఖర్ మాట్లాడుతూ సొంత నిధులతో సిసి రోడ్డు నిర్మించిన వార్డు సభ్యులు ఏకుల సుజాత సైదులును అభినందించారు. వార్డు సభ్యురాలు సుజాత సైదులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు హామీ ఇచ్చామని వారు ఆదరించి గెలిపించినందున ఇచ్చిన మాటకు కట్టుబడి రెండు లక్షల ఖర్చు చేసి ఆలయం ముందు సిసి రోడ్డు నిర్మించామన్నారు. గ్రామంలోని ప్రధాన దేవత అయిన కోట మైసమ్మ వద్దకు భక్తులు ఏ శుభకార్యం చేసిన వచ్చి పూజలు చేస్తుంటారని, ఇక్కడ సిసి నిర్మించడం ద్వారా పరిసరాలు శుభ్రంగా ఉండి భక్తులకు సౌకర్యం కలుగుతుందన్నారు. ఆలయం ఎదురుగా ఉన్న కృష్ణా వాటర్ ట్యాంకు వద్ద వృధా నీరు పోయేందుకు ఉన్న కాలువ శిథిలావస్థకు చేరడంతో దానికి కూడా మరమ్మత్తు చేయించినట్లు తెలిపారు. తమను ఆదరించి గెలిపించిన నాలుగో వార్డు ప్రజలకు ఈ సందర్భంగా మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ అంతటి శ్రీనివాస్, వార్డు సభ్యులు శ్రీరామ్ సంధ్యా వీరేశం, ఏనుగు సైదులు, పులకరం శీను, నాగేశ్వర రావు, నాయకులు ఏ కుల లింగయ్య, శ్రీపాద రామ కృష్ణ, కన్నం విజయ్ కుమార్, పోగుల నరసింహ, వంగాల నగేష్, అంతటి గణేష్, ఐటిపా ముల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.